

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 25 | సంచిక : 48 | గురువారం.21-5-2026 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఇక బయోమెట్రిక్ అక్కర్లేదు.. రేషన్ పంపిణీపై మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన

**అమరావతి:మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీలో రేషన్ పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టనుంది. ఇప్పటివరకు ఉన్న విధానానికి భిన్నంగా, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయిన అనంతరం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గుజరాత్‌లోని నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలవుతున్న ఈ విధానాన్ని, త్వరలోనే రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నంలలో కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి

- బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కర్నూలు, ఏఎస్ఆర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెడతాం
- డీఈవోలు, ఏపీసీలతో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేష్



**అమరావతి:మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా అధికారులు కృషిచేయాలి, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సచివాలయంలో డీఈవోలు, ఏపీసీలతో మంత్రి లోకేష్ సమీక్షించారు. కాకినాడ జిల్లాలో అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో స్టూడెంట్, టీచర్ యావరేజ్ అటెండెన్స్ తక్కువగా ఉంది. దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, మధ్యాహ్న భోజనం వినియోగంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. అపార్ ఐడీ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచారని మంత్రి ప్రశంసించారు. కాకినాడ డీఈవో పి.రమేష్ స్పందిస్తూ.. జిల్లాలో 3,665 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. ఎన్ రోల్ కానివారు 14,840 మంది ఉన్నారు. ఇప్పటివరకు అసలు ఎన్ రోల్ కానివారిపై దృష్టిసారించామని చెప్పారు. పలు మండలాల్లో సూడెంట్స్ అటెండెన్స్ తక్కువగా ఉండటంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది 80.47శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 2789 మంది ఉన్నారని తెలిపారు.

**ప్రతి విద్యార్థిని ట్రాక్ చేయాలి** ప్రకాశం జిల్లాలో విద్యార్థుల డ్రాపౌట్స్ పై మంత్రి లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వలస వెళ్లే వారిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పాఠశాలకు సెలవుల అనంతరం విద్యార్థులు ఏ ప్రాంతానికి వెళ్లినా వారి చదువు కొనసాగేలా ట్రాక్ చేయాలని ఆదేశించారు. సీజనల్ హాస్టల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో స్టూడెంట్, టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, లీప్ యాప్ లో టీచర్ అటెండెన్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్టూడెంట్, టీచర్ రేషియోపైనా దృష్టిసారించాలన్నారు. ప్రకాశం జిల్లా డీఈవో సీవీ రేణుక స్పందిస్తూ.. ఈ ఏడాది జిల్లాలో పది శాతం ఎన్ రోల్ మెంట్ పెరిగిందని చెప్పారు. పాఠశాలలకు సెలవుల అనంతరం వ్యవసాయ పనుల్లో పడి విద్యార్థుల హాజరు నమోదు తక్కువగా ఉంటోందని వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారని, పదో తరగతి టాపర్లను సన్మానించారని తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

**బాల్యవివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి** చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాల పట్ల మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో జీఏఐఎస్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టూడెంట్స్ ఫెర్ఫార్మెన్స్ కూడా తక్కువగా ఉందని, ఓవరాల్ ఫెర్ఫార్మెన్స్ లో కూడా చిత్తూరు వెనుకబడి ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. చిత్తూరు డీఈవో కే.రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ.. చిత్తూరుకు తమిళనాడు, బెంగళూరు దగ్గరగా ఉండటంతో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పలుచోట్ల బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృష్టికేంద్రీకరిస్తామని చెప్పారు.

**ఏఎస్ఆర్ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటాం** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, ఆ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేష్ చెప్పారు. హైస్కూల్స్ లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థుల చేరిక తక్కువగా ఉందని, దీనిపైనా దృష్టిపెట్టాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలపై స్పందిస్తూ.. అక్కడి విద్యార్థుల్లో కసి ఉందని, వారికి దిశానిర్దేశం చేస్తే అద్భుతాలు సృష్టిస్తార ని అన్నారు. డీఈవో కే.రామకృష్ణారావు స్పందిస్తూ.. జిల్లాలో 3,242 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. స్టూడెంట్స్ యావరేజ్ అటెండెన్స్ 79.30 శాతం ఉందని, టీచర్ల సరాసరి హాజరు 78.40 శాతంగా ఉందని వివరించారు.

**స్లిప్ టెస్ట్ అటెండెన్స్ పై దృష్టిపెట్టాలి** ఏలూరు జిల్లాలో స్లిప్ టెస్ట్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. టీచర్ అటెండెన్స్ పైనా దృష్టిసారించాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నారని మంత్రి ఆరా తీశారు. కొన్ని మండలాల్లో ఉత్తీర్ణతా శాతంపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ స్పందిస్తూ.. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. టీ టైమ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పనితీరు గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్నట్లు చెప్పారు.

**విద్యార్థుల హాజరుపై దృష్టి కేంద్రీకరించాలి**పల్నాడు జిల్లాలో విద్యార్థుల హాజరుపై దృష్టికేంద్రీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. టీచర్ అటెండెన్స్, లీప్ యాప్ డౌన్ లోడ్స్ పైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పల్నాడు జిల్లాలో స్కూల్ అకడమిక్ స్టార్ రేటింగ్ లో హైస్కూల్స్ ఎక్కువగా 3స్టార్ రేటింగ్ లో ఉండటం పట్ల మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా కృషిచేయాలన్నారు. పల్నాడు డీఈవో పీవీజే రామారావు స్పందిస్తూ.. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థుల డ్రాపౌట్స్ పై దృష్టిసారించినట్లు చెప్పారు.

# వైభవంగా సరస్వతీ అంత్య పుష్కరాలు

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21 నుంచి జూన్ 1 వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు.

# అధిక ఉష్ణోగ్రతలపై అప్రమత్తంగా ఉండాలి

- వేసవి తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతలు, హీట్‌వేవ్ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. ఈ మేరకు ఆయనిక్కడ ఓ ప్రకటనలో తెలియజేశారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఒకవేళ బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే తలకు టోపీ, గుడ్డ లేదా గొడుగు ఉపయోగించడంతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, మజ్జిగ వంటి వాటిని వెంట తీసుకెళ్లాలన్నారు. శరీరంలో నీరసం రాకుండా తరచూ మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. వేసవి తీవ్రత కారణంగా హీట్‌స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున తలనొప్పి, తల తిరగడం, అధిక చెమటలు, అలసట, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. చిన్నారులను ఎండలో ఆడనివ్వకుండా చూడాలని, కార్మికులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు తరచూ విరామాలు తీసుకుంటూ నీరు తాగాలని సూచించారు. రైతులు, నిర్మాణ కార్మికులు, ట్రాఫిక్ సిబ్బంది వంటి వారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు హీట్‌వేవ్ పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# చిన్నారులకు ఆట వస్తువులు పంపిణీ చేసిన మాజీ ఉప సర్పంచ్ చిరంజీవి



**కంకిపాడు మే20 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడు లోని కంకిపాడు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనం కథల చదివించే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంకిపాడు మాజీ ఉప సర్పంచ్ శ్రీ రాచూరి చిరంజీవి, పచ్చిపల్ల రాజా, ఉపాధ్యాయులు జాన్సన్, ఉపాధ్యాయులు ఇమ్మానియేల్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తంబాబత్తుల శేషుబాబు, మరియు గంటా రంగామని, సాయి పాల్గొన్నారు. విద్యార్థుల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరములో ఆటలాడుకొనుటకు రాచూరి ఫౌండేషన్ ద్వారా ఫౌండేషన్ అధినేత రాచూరి చిరంజీవి విద్యార్థులకు క్యారం బోర్డులు చెస్ బోర్డులు రింగులు ప్లాస్టిక్ బ్యాట్లు ప్లాస్టిక్ బాల్స్ ఆడపిల్లల ఆడుకొనుటకు స్కిప్పింగ్ మరియు రింగులు అందజేశారు ఈ కార్యక్రమంలో చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఆరోగ్యకరమైన ఆటలు ఆడుకోవాలని అలాగే గ్రంథాలయంలో కంప్యూటర్లు టీవీ వంటివి ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.శాఖ గ్రంథాలయం అధికారి సిహెచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల ముంగిటకే హస్త కళారూపాలు

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- లేపాక్షి షో రూమ్ లకు నూతన హంగులు
- ఢిల్లీ, కాకినాడ షో రూమ్ లకు మరమ్మతులు
- హస్త కళాకారులకు 365 రోజుల ఉపాధే లక్ష్యం
- ఏపీహెచ్డీసీ అధికారులతో సమీక్షలో మంత్రి సవిత



**తాడేపల్లి/అమరావతి : మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లేపాక్షి షో రూమ్ లను అభివృద్ధి చేయడంతో పాటు ఈ కామర్స్, సోషల్ మీడియా వేదికగా కళారూపాలను నేరుగా వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హస్త కళాకారులకు 365 రోజుల పాటు ఉపాధి కల్పనే కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు. లేపాక్షి షోరూమ్ లు, హస్తకళా రూపాల విక్రయాలపై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ హస్తక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ హెచ్డీసీ) అధికారులతో బుధవారం మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొని, రాష్ట్రంలో నూతన లేపాక్షి షో రూమ్ ల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న షో రూమ్ లను వినియోగదారులకు ఆకట్టుకునేలా అభివృద్ధి చేసే అంశాలపై మంత్రి సవితకు వివరించారు. మరమ్మతులు పూర్తిచేసుకున్న ఢిల్లీ, కాకినాడ లేపాక్షి షో రూమ్ లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మరమ్మతులు పూర్తి చేసుకున్న లేపాక్షి షో రూమ్ లను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రాజమండ్రి ఎయిర్ పోర్టులో నూతన లేపాక్షి షో రూమ్ ఏర్పాటుకు కేంద్ర విమానయాన శాఖ అంగీకారం తెలిపిందని, త్వరగా ఆ షో రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని లేపాక్షి షో రూమ్ లను నూతన హంగులతో వినియోగదారులకు ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కామర్స్ ద్వారా హస్త కళారూపాల అమ్మకాలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియా వేదికను హస్త కళారూపాల విక్రయాలకు అవకాశంగా వాడుకోవాలన్నారు. నేరుగా వినియోగదారుల ఇళ్లకే కళారూపాలను డోర్ డెలివరీ చేసేలా ఈ కామర్స్ వేదికలను వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న హస్త కళాకారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా హస్త కళారూపాల అమ్మకాలు పెంచేలా అధికారులు ప్రణాళికలు అమలుచేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హస్తక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# బియ్యం దొంగ పేర్ని నాని

## మద్యం దొంగ జోగి రమేశ్

### మండిపడ్డ టిడిపి కృష్ణ జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి



**కంకిపాడు మే 20 (వార్తా ప్రభ, ప్రతినిధి)**బియ్యం దొంగ పేర్ని నాని- మద్యం దొంగ జోగి రమేష్ అసత్య ప్రచారాలు చేయడంలో సిద్ధహస్తులని కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు గురుమూర్తి ఎద్దేవా చేశారు.కంకిపాడు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరికి గురుమూర్తి మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేయడంలో పేర్ని నాని సిద్ధహస్తుడు, ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తున్నామని, అమ్మేస్తున్నామని పేర్ని నాని మాట్లాడడం తన అవగాహన లేమికి అద్దం పడుతుంది అన్నారు.ఆర్టీసీని పేర్ని నానికి ఎవరైనా బేరం పెట్టారేమో అని ప్రశ్నించారు, వైసిపి వాళ్లకు అసత్యాలు ప్రచారం చేయడంలో సిద్ధహస్తులన్నారు.వాళ్ల ప్రభుత్వంలో 100 బస్సులు కొని తాము నడిపేమని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఎలక్ట్రికల్ బస్సులను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై అందరు చేస్తే, పేర్ని నాని తాము కొన్నామని అబద్ధాలు చెబుతున్నారు.బస్సుల నిర్వహణ ఏ సంస్థకు అయితే ఇవ్వడం జరుగుతుందో డ్రైవర్, మెయింటెనెన్స్ ఆ సంస్థ చూసుకుంటుంది అని తెలిపార.కండక్టర్ మాత్రం ప్రభుత్వానికి చెందిన వ్యక్తి ఉంటారన్నారు. ఏ రూట్ లలో బస్సులు నడవాలన్నా, చార్జీల విషయం ఆర్టీసీ చూసుకుంటుందని తెలిపారు. ఈ రోజున 1774 కోట్ల రూపాయల విలువ చేసి 750 బస్సులను కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వనుంది, ఈ ఎలక్ట్రికల్ బస్సుల వలన రాష్ట్రానికి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి కోట్ల రూపాయలలో ఆదా కానుంది ఈ ఎలక్ట్రికల్ బస్సుల వలన గత ఏడాది 19 కోట్ల రూపాయలు ఆర్టీసీకి లాభం వచ్చిందని తెలిపారు. పీఎంఈ సేవా బస్సులు 10 సంవత్సరాలు మాత్రమే ఆ సంస్థ తరఫున ఉంటాయని అనంతరం వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు.ఇదేవిధంగా దేశం మొత్తం జరుగుతున్న ఒక్క మన రాష్ట్రంలోనే జరుగుతుందన్న తరహాలో పేర్ని నాని అసత్య ప్రచారాలు మొదలుపెట్టాడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశామన్న పేర్ని నాని ఒక్క ఉద్యోగస్తుడికైనా మేలు చేశారా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క ఉద్యోగస్తులకు కూడా ప్రమోషన్ ఇచ్చిన దాఖలాలు కూడా లేవు అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చినాక 7000 మంది ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించామన్నారు. ఆర్టీసీలో 7000 ఉద్యోగాల భర్తీకి చైర్మన్ కొనకళ్ల నారాయణ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారన్నారు,త్వరలోనే రిక్రూట్మెంట్ జారీ అవుతుందన్నారు. 1600 మంది అభ్యర్థులకు కారుణ్య నియామకాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నార.చేతకాకపోతే మాకు అప్ప చెప్పండి అని పేరు నాని వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు.మచిలీపట్నం గౌడాన్ లో రేషన్ బియ్యం ఉంచినట్లు ఆర్టిసి స్థలాలను కూడా పేర్ని నాని కబ్జా చేసేస్తాడు, పేదవాడికి చెందాల్సిన బియ్యాన్ని అమ్ముకున్న దుర్మార్గుడు పేర్ని నాని అని వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆడకూతురు అని దయ తలిచాడు కాబట్టే పేర్ని నాని నువ్వు బయట తిరుగుతున్నావని గుర్తు చేశారు.వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి మీకు ఐదు సంవత్సరాలు పడితే మా ప్రభుత్వం వచ్చిన వెంటనే పెంచి చూపించామన్నారు.

# అమృత భారత్ స్టేషన్ స్కీం అభివృద్ధి పనుల పరిశీలన

## హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మకు సన్మానం



**హైదరాబాద్ : మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, ఇతర అధికారులు మల్కాజిగిరిలో అమృత భారత్ స్టేషన్ స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఎమ్ ను ట్రైన్ ట్రావెలర్స్ అసోసిషన్ అధ్యక్షులు జెడ్ ఆర్ యూ సీ సీ సభ్యులు నూర్, పి భరద్వాజ్ శాలువాతో సత్కరించారు. మల్కాజ్ గిరిలో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులతోపాటు ఆర్ పి ఎఫ్ ఆఫీస్, వీ ఐ పి లాంజ్ ను డి ఆర్ ఎం పరిశీలించారు. ప్రయాణికులకు కావాల్సిన మరిన్ని సౌకర్యాలు కల్పించాలని అలాగే మల్కాజిగిరి ఈస్ట్ టెర్మినల్ వైపు అదనపు ప్లాటుఫారమ్ నిర్మాణానికి ప్రతిపాదన తయారు చేయమని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, ఆపరేటింగ్, కమర్షియల్ , సిగ్నల్ అండ్ టెలికాం, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జన రంజకంగా పాలన చేయాలి.

## సమీక్షా సమావేశంలో ప్రత్యేక అధికారులకు ఎంఎల్ఏ బుద్ధప్రసాద్ సూచన

**చల్లపల్లి: అవనిగడ్డ:మే 20(వార్తాప్రభ ప్రతినిధి)** గ్రామంలో సమస్యలపై అవగాహన పెంపొందించుకుని సరైన పరిష్కారం చేస్తూ ప్రత్యేక అధికారులు జన రంజకంగా పాలన అందించాలని అవనిగడ్డ ఎంఎల్ఏ బుద్ధప్రసాద్ సూచించారు.బుధవారం స్థానిక గీతా మందిరంలో మండలంలోని ప్రత్యేక అధికారులు , పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో మార్పు తేవాలని కోరారు.కార్యదర్శులే చూసుకుంటారని కాకుండా ప్రత్యేక అధికారులు తమతమ గ్రామాల్లో పర్యటించి సమస్యలపై అవగాహన పెంపొందించుకుని సరైన పరిష్కారం చూపిస్తూ అభివృద్దే లక్ష్యంగా పని చేయాలన్నారు.కార్యదర్శులు పంచాయతీ రాజ్ చట్టం పై అవగాహన పెంచుకోవాలి సూచించారు.స్వచ్ఛపథం ,స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మొక్కుబడి తంతుగా కాకుండా నిబద్ధతతో చేయాలని చురక వేశారు.ప్రభుత్వ కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్ది మొక్కలు నాటాలన్నారు.ప్రతి బుదవారం జరిగే స్వచ్ఛ కార్యక్రమంలో తాను పాల్గొంటానని చెప్పారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు , పారిశుద్ధ్యం, నీటి సరఫరా , వీధి దీపాల నిర్వహణ పై ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు పలు సూచనలు చేశారు.


## దస్తావేజులు పోయాయి

కృష్ణా జిల్లా పెడన మండలం చెన్నూరు గ్రామానికి చెందిన నాకు సంబంధించిన అనగా కొండ రామకృష్ణ రాజు (తండ్రి గోపాలరాజు గారు) దస్తావేజులు పోయాయి.2026 మే నెల 18 వ తేదీన స్వగ్రామం చెన్నూరు నుంచి నియోజకవర్గ కేంద్రం పెడన కు బైక్ మీద వెళుతుండగా నా పేరున రిజిస్టర్ అయిన విజయవాడ లోని నందమూరి నగర్ భారత మాత కాలనీ లోని స్థలం కు సంబంధించిన 6046/03 నంబర్ గల డాక్యుమెంట్స్ ఎక్కడో పడిపోయాయి.ఇవి దొరికినవారు వెంటనే ఈ కింది ఫోన్ నంబర్ ను సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ 9492028498.

**కొండ రామకృష్ణ రాజు**
**చెన్నూరు**
**పెడన మండలం**

## సమగ్ర అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష!!

● ఆదర్శ నియోజకవర్గం లక్ష్యం ● మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి ● అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ● సమన్వయమే ప్రగతికి సోపానం ● క్షేత్రస్థాయిలో అందుబాటులో పాలన



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 20 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం అభివృద్ధిపై ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దూకుడు పెంచారు. ఈ క్రమంలో బుధవారం సింగరేణి, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులను ఒకే వేదికపైకి తెచ్చి, నియోజకవర్గ ప్రగతిపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి కనీస వసతులపై అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత విషయంలో అస్సలు రాజీ పడొద్దని, పారదర్శకత పాటిస్తూనే వేగవంతంగా పనులు పూర్తి చేయాలని హుకుం జారీ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేస్తూ, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా, ప్రతి ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసి ఫలితాలు చూపాలని గట్టిగా హెచ్చరించారు. రామగుండంను రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు వెళు న్నానని ఆయన ప్రకటించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులందరూ ఒక టీమ్‌లా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపిన యలమంచిలి శ్రీరాం పవన్



**హనుమాన్ జంక్షన్, మే 20(వార్తాప్రభ)**తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-13 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన క్రీడాకారుడు అద్భుత ప్రతిభ కనబరిచాడు. హనుమాన్ జంక్షన్‌కు చెందిన ప్రముఖులు యలమంచిలి శ్రీరామచంద్రమూర్తి మనవడు యలమంచిలి శ్రీరాం పవన్ ఈ పోటీలలో పాల్గొని డబుల్ ధమాకా సాధించాడు. హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో శ్రీరాం పవన్ అండర్-13 బాలుర సింగిల్స్ విభాగంలో రెండవ స్థానం సాధించాడు. అలాగే డబుల్స్ విభాగంలో మూడవ స్థానం దక్కించుకుని, అండర్ 13 రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ అయ్యాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇంతటి ప్రతిభ కనబరిచి, హనుమాన్ జంక్షన్ ప్రాంతానికి మంచి పేరు తెచ్చిన యలమంచిలి శ్రీరాం పవన్‌ను పలువురు ప్రముఖులు, క్రీడాభిమానులు మరియు స్థానికులు అభినందించారు. చిన్న వయసులోనే శ్రీరాం పవన్ బ్యాడ్మింటన్ కోర్టులో చూపిన ప్రతిభ అమోఘం. భవిష్యత్తులో అతను మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధించి దేశానికి, కన్నవారికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీరాం పవన్ తల్లిదండ్రులకు, తాతగారైన శ్రీరామచంద్రమూర్తికి పలువురు అభినందనలు తెలియజేశారు.

## రిపోర్టర్ సురేష్ ను పరామర్శించిన జంపాల సీతారామయ్య

**అధైర్య పడవద్దు అండగా ఉంటామని ధైర్యం చెప్పిన జంపాల**



**ఇబ్రహీంపట్నం, మే 20(వార్తా ప్రభ ప్రతినిధి):** మై టీవీ రిపోర్టర్ ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు నిశ్శంకర సురేష్ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సురేష్ తీవ్ర గాయాలతో సర్జరీ చేయించుకొని ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య బుధవారం నాడు సురేష్ ను పరామర్శించారు. యాక్సిడెంట్ జరిగిన తీరు, చికిత్స వివరాలు, జంపాలకు వివరించారు సురేష్. అధైర్య పడవద్దని అన్ని విధాల అండగా ఉంటామని సురేష్ కు ధైర్యం చెప్పారు జంపాల సీతారామయ్య. జర్నలిస్టులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని... తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సొసైటీ అధ్యక్షులు కోయా నెహ్రూ, ప్రెస్ క్లబ్ సభ్యులు భాష, డేవిడ్, నాగరాజు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## డోర్ లాక్ భవనాలు పరిశీలించిన ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో ఇండ్ల సర్వే కి సంబంధించి సుదీర్ఘకాలంగా తాళాలు వేసి ఉన్న భవనాలను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమేటర్లు, సూపర్వైజర్లు, ఆర్ ఐ సుజాత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వావలంబనకు కొత్త అడుగు!!

● దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు ● ఉపాధి అవకాశాలు, ఆత్మవిశ్వాసం పెంపు ● సంక్షేమం-అభివృద్ధి సమన్వయంతో ముందుకు -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 20 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గంలో దివ్యాంగుల సంక్షేమానికి మరో అద్భుతమైన అడుగు పడింది. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా పాల్గొని తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో 20 మంది లబ్ధిదారులకు మోటరైజ్డ్ ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఉచిత వాహనాల పంపిణీ ద్వారా వారి ఉపాధి అవకాశాలు పెరిగి స్వావలంబనకు దోహదం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు నిరంతరం కృషి కొనసాగుతుందని హామీ ఇచ్చారు. వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సహాయం తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని భావోద్వేగంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు అభినందన!!

● కార్మికుల సంక్షేమమే మా ధ్యేయం ● త్వరలోనే 350 మందికి ఉద్యోగ నియామకాలు ● కొత్తగా 9 బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి ● విజిలెన్స్ బాధితులకు న్యాయం చేసే వరకు పోరాటం ● ఐఎన్టియుసి నేత జనక్ ప్రసాద్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 20 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డు గ్రహీతలు ఆరెపల్లి శ్రీనివాస్( టైసన్ శీను), వడ్డేపల్లి దాస్ ఘనంగా సన్మానించబడ్డారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, కార్మిక హక్కుల సాధనలో యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు కొనసాగింపు, పెర్క్స్ పై ఐటీ మినహాయింపు, 350 మందికి జూన్ లోగా నియామక పత్రాలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. విజిలెన్స్ బాధితులకు న్యాయం చేసే వరకు పోరాడుతానని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా తొమ్మిది బొగ్గు గనులను సాధించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, పిట్ సెక్రటరీలు పాల్గొని విజేతలను అభినందించారు.

# జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఘనంగా 50వ జన్మదిన వేడుకలు



**జవహర్ నగర్, మే 20:(వార్తా ప్రభ)**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జవహర్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషవోని కొండల్ ముదిరాజ్ 50వ జన్మదిన వేడుకలు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మహేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, సామాజిక సేవను తన రాజకీయ ప్రయాణంలో ప్రధాన లక్ష్యంగా తీసుకున్న కొండల్ ముదిరాజ్ జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వికలాంగులకు శాలువాలతో ఘన సత్కారం చేసి, వీల్‌చైర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, "పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలతో మమేకమై పనిచేస్తున్న కొండల్ ముదిరాజ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలి" అని అభినందించారు. మహేందర్ రెడ్డి కూడా కొండల్ ముదిరాజ్ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. జవహర్ నగర్ ప్రాంత ప్రజల అభివృద్ధి, పార్టీ శక్తివంతం, సామాజిక సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండే కొండల్ ముదిరాజ్ కి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య , సీనియర్ బీఆర్ఎస్ నాయకులు అల్లూరి సంగీత రాజశేఖర్,మాజీ కోఆప్షన్ సభ్యులు శోభా రెడ్డి,శేఖర్ బాబు,అజయ్, టింకు గౌడ్, బాలరాజు,రంగుల సతీష్, మహేందర్ యాదవ్, ఉపేందర్,ప్రకాష్ గౌడ్, సాయి కుమార్,నర్సింహ, బండి నవీన్ గౌడ్, సిద్దులు, యాకమ్మ,విమల,మీడియా ప్రతినిధులు, బలగం టీవీ సీఈవో చింతల విజయ్ కుమార్, దుర్గం స్వామి, స్టార్ న్యూస్ టీవీ9 జినుక రఘు తదితర ప్రముఖులు పాల్గొని కొండల్ ముదిరాజ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ప్రజా దర్బార్

**మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్**
**సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం బీజేపీ సీనియర్ నాయకులు వడ్లాని మాధవరావు.**



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలు మరియు సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ప్రధానంగా తాగునీరు , పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్ సమస్యలు,పింఛన్లు, నూతన గృహాల కొరకు దరఖాస్తులు వంటి ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే కార్యాలయం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు,ప్రజా దర్బార్ ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు.ప్రతి వినతిపై బాధ్యతాయుతంగా చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం పనిచేసేలా ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశించారన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తుందని మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ స్పష్టం చేశారు.. బీజేపీ సీనియర్ నాయకులు వడ్లాని మాధవరావు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో పశ్చిమ లో ప్రజా దర్బార్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సుజనా ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ లో విద్య , వైద్యం తో పాటు అనేక సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రజలందరూ ప్రజా దర్బార్ ను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు వడ్లాని మాధవరావు కోరారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లైస్ శ్రీనివాస రావు, ఎలక్ట్రికల్ ఏఈ ప్రకాష్, టాప్ ఇన్స్పెక్టర్లు పీ శ్రీనివాస్, సయ్యద్ కాజా, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ , మరియు మాజీ కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి దుర్గారావు, గుండారపు హరిబాబు, ఎన్డీఏ కూటమి నేతలు పీవీ చిన సుబ్బయ్య, పీవీ కాంతారావు, కొప్పుల గంగాధర్, దాడి మురళి కృష్ణ, ఏలూరు సాయి శరత్, మోరబోయిన రాంబాబు, బాదర్ల శివ, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# ప్రజాప్రభుత్వంలోనే పేదలకు లబ్ది

**అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు**
**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, అర్హులైన ఆడబిడ్డలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హమాలీ కాలనీ గ్రామంలో దేవి - గబ్బర్ సింగ్ దంపతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించిన డబ్బులతో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు , అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుంచి నిరుపేదలకు ఇవ్వకుండా బిఆర్ఎస్ నేతలు



మోసం చేశారన్నారు. మరికొన్ని రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అర్హులైన మరింత మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు సాయిచంద్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి సురేష్ కు ఘన సన్మానం



**మల్కాజ్ గిరి,మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మామ సూదిని పద్మా రెడ్డి, తెలంగాణ గ్రామపంచాయతీ ట్రైబ్యునల్ చైర్మన్ సూదిని రాం రెడ్డి మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆలంపల్లి సురేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మల్కాజ్ గిరి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో లో నిర్వహించారు. సంఘ సభ్యులు, ప్రముఖులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదిని రామ్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి అలంపల్లి సురేష్ మరింత కృషి చేసి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే సూదిని పద్మారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో యువ నాయకత్వం ఎంతో అవసరమని, మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం అలంపల్లి సురేష్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ప్రజానాట్యమండలి నూతన కమిటీ ఎన్నికార్యదర్శిగా వి. వెంకటాచారి





**జవహర్ నగర్, మే 20:(వార్తా ప్రభ )**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి నాలుగో మహాసభలు జగద్గిరిగుట్ట భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులో జరిగాయి. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కురుమిద్ద శ్రీనివాస్, పల్లె నరసింహ, మేడ్చల్ జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి నూతన కమిటీని ప్రకటించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గౌరవాధ్యక్షులు గా రాజేశ్వరరావు, కార్యదర్శిగా వడ్రోజు. వెంకటాచారి, అధ్యక్షులు ప్రమీల, సహాయ కార్యదర్శులుగా బాబు, మణెమ్మ, రమాతార,ఉపాధ్యక్షులు గా రాములు, భాస్కరాచారి, జె.రాములు, కోశాధికారిగా ఏ.కృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ లనుఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వెంకటాచారి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రజానాట్యమండలికి కృతజ్ఞతలు తెలుపుతూ. రాబోయే కాలంలో ప్రజానాట్యమండలికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ప్రజా సమస్యలపై తన పాట మాట ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారాలకై తన గలంతో వినిపిస్తానని తెలియజేశారు. అలాగే జిల్లాలో ప్రజానాట్యమండలి బలోపేతం కోసం పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్. సీనియర్ సిపిఐ నాయకులు ఏసురత్నం, మహిళా సంఘం నాయకురాలు హైమావతి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్రావు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**-జిల్లా పంచాయతీరాజ్ అధికారి లావణ్య**

**జి.కొండూరులో స్వచ్ఛ పథం పనులు పర్యవేక్షించిన డిపివో**



**జి.కొండూరు, మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీరాజ్ అధికారి లావణ్య కుమారి పేర్కొన్నారు. మండల కేంద్రమైన జి.కొండూరు నుంచి పినపాక వెళ్లే రోడ్డులో డిప్యూటీ ఎంపీడీవో కృప కుమార్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన 'స్వచ్ఛ పథం'కార్యక్రమాన్ని డిపివో లావణ్య కుమారి పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రహదారుల పక్కన చెత్త కుప్పలను తొలగించడం,గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన ఘనవ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. మండలంలో ని 22 గ్రామ పంచాయితీల పరిధిలో జరుగుతున్న స్వచ్ఛ పథం పనుల పై డీపీవో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నా రు.

## బి సి నేత బత్తుల రామారావు ను అభినందించిన మాజీ సీఎం వైఎస్ జగన్......



**పెనుగంచిప్రోలు, మే 20( వార్త ప్రభ )** సామాజిక మాధ్యమాల్లో నిత్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రచారం చేస్తూ మూడు లక్షల ఫాలోవర్స్ దాటిన సందర్భంగా బత్తుల రామారావు వైఎస్సార్సీపీ లోగోను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు..అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు ను పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి నేను మీకు అండగా ఉంటానని తెలిపారు..

## మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి

**మృతుల కుటుంబాలకు రూరల్ వైసీపీ 30వేల పరిహారం అందజేత**



**కాకినాడ, మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల కాకినాడ రూరల్ కొవ్వూరు బైపాస్ రోడ్లో జరిగిన లారీ ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన ఐదుగురు మహిళల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల పరిహారం ప్రభుత్వం అందజేయాలని కాకినాడ రూరల్ వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ఆ వైసీపీ నాయకులు ఐదుగురు మహిళ బాధిత కుటుంబాలు దగ్గరకు వెళ్లి ఒక్కొక్కరికి 30 వేల రూపాయలు చొప్పున పరిహారాన్ని అందించి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వాసంశెట్టి సత్యవతి, మట్టపర్తి అరుణకుమారి, కాదా చిట్టెమ్మ, చెల్లూరి అన్నవరం, పాలిక కృష్ణవేణి కుటుంబాలకు రూరల్ వైసీపీ నాయకులు బుధ వారం ఈ పరిహారాన్ని అందించారు. కాకినాడ రూరల్ జడ్పిటిసి నురుకుర్తి రామకృష్ణ (కిట్టు), స్థానిక నాయకులు గుడాల నాని బాబు, కొప్పిశెట్టి గణేష్ ఈ ముగ్గురు కలిసి ఒక్కొక్కరు 10వేలు చొప్పున 30వేల రూపాయలను మృతుల కుటుంబాలకు అందించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు, శెట్టిబలిజ సంఘ పెద్దలతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వెల్లడించారు. కుటుంబాలకు 25 లక్షల పరిహారం ప్రభుత్వం వెంటనే అందజేయాలని అలాగే వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం చేయకుండా అందించి వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ పడాలని సూచించారు. అనంతరం బాధిత కుటుంబాలకు వారు ధైర్యం చెప్పి భవిష్యత్తులో అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ వైసీపీ నాయకులు అనుసూరి ప్రభాకర రావు, బీఆర్ రాయ్, బొంతు లీలా కృష్ణ, పెంకే రాధా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎల్ ఓ సీ అందజేత




**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో, ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లేటర్ ఆఫ్ క్రెడిట్) ను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పీవీ చిన సుబ్బయ్య,మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, బీజేపీ సీనియర్ నాయకులు వద్దాని మాధవరావు, టీడీపీ నాయకులు పీ వీ కాంతారావు మరియు కూటమి నేతలతో కలిసి అందజేశారు40 వ డివిజన్, బ్యాంకు సెంటర్ కు చెందిన పీ రాజ్యం 52 హేమోరాయిడ్స్ సమస్యతో బాధపడుతూ వైద్యం సాయం కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 25 వేల ఎల్ ఓ సీ ను బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు..

## ఎన్టీపీసీలో స్వచ్ఛతా స్ఫూర్తి!!

- ప్రజల్లో పారిశుధ్య చైతన్యం నింపిన డిఎంఎస్
- క్లీన్ ఇండియా లక్ష్యానికి మద్దతుగా ఎన్టీపీసీ ముందడుగు
- స్వచ్ఛతను జీవనశైలిగా మార్చుకోవాలి
- రాఖీ సమంత పిలుపు






**పెద్దపల్లి/రామగుండం: మే 20 (వార్తాప్రభ ప్రతినిధి)** పర్యావరణ పరిరక్షణలో భాగంగా, రామగుండం టౌన్‌షిప్ లో దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో ఒక విశేషమైన స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించబడింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత ప్రారంభించి, సభ్యులలో స్ఫూర్తిని నింపారు. స్వచ్ఛత అనేది కేవలం ఒక రోజు జరిగే పని కాదని, అది ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో అలవాటుగా మారాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు టౌన్‌షిప్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించడంతో పాటు, చెత్తను సరైన పద్ధతిలో తొలగించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. సామాజిక మార్పులో మహిళల పాత్ర ఎంతో కీలకమని చాటిచెబుతూ, వారు ప్రదర్శించిన ఉత్సాహం అందరినీ ఆకట్టుకుంది. ఈ స్వచ్ఛతా డ్రైవ్ ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే సామూహిక బాధ్యతను సమితి సభ్యులు గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా సాగుతున్న 'స్వచ్ఛ భారత్' లక్ష్యానికి అనుగుణంగా జరిగిన ఈ కార్యక్రమం, పచ్చని, పరిశుభ్రమైన రామగుండం కోసం ఎన్టీపీసీ చేస్తున్న కృషిని మరింత ముందుకు తీసుకెళ్లింది. క్రమశిక్షణతో కూడిన ఈ పారిశుధ్య పనులు స్థానికులలో పర్యావరణ స్పృహను పెంచడమే కాకుండా, సమిష్టి కృషితో మార్పు సాధ్యమని నిరూపించాయి. పర్యావరణహితమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో దీప్తి మహిళా సమితి చేస్తున్న ఈ ప్రయత్నంపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. రాబోయే రోజుల్లో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలతో సమాజంలో పరిశుభ్రత పట్ల మరింత చైతన్యం తీసుకురావాలని సమితి లక్ష్యంగా పెట్టుకుంది.

## దూరదర్శన్ సప్తగిరి ప్రతిష్ట..పెంచడం.ప్రశ్నార్ధకమేనా

- దూరదర్శన్ సప్తగిరి ప్రతిష్టను మసకబార్చే కుట్ర జరుగుతోందా...
- దీనికి లోపలివారే ముఖ్య కారణమా...

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దూరదర్శన్ సప్తగిరి ప్రతిష్ట కి మసక బారుతోందా..... అంతర్గత ప్రక్షాళన అవసరమా..అనే అంశంపై ఎంతో ముందు చూపుతో అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేటి పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి.2014లో రాష్ట్రం విడిపోయాక ప్రత్యేక మొట్ట మొదటి తెలుగు ఛానల్ గా దూరదర్శన్ సప్తగిరి తన ప్రస్థానాన్నిప్రారంభించింది. అప్పట్లో ప్రోగ్రాం విభాగం అధికారులే ఛానల్ మొత్తానికి అధికారులుగా ఉండేవారు.కాలాంతరంలో ఇంజనీరింగ్ విభాగం అని, న్యూస్ విభాగం అని, ప్రోగ్రాం విభాగం అని విడగొట్టారు. దూరదర్శన్‌సప్తగిరి ఛానల్ ప్రారంభించిన తరువాత సుమారుగా మొదటి ఆరు సంవత్సరాలపాటు సప్తగిరి దూరదర్శన్‌కార్యక్రమాలు అద్భుతంగా సాగాయి. దక్షిణభారతదేశ ఛానల్స్ రేటింగ్ లో సప్తగిరి మొదటి పది స్థానాల్లోకొనసాగేది.తరువాత కాలంలో వివిధ కారణాలవల్ల ఇంజనీరింగ్ సిబ్బందికి ఛానల్ ని నడిపే అధికారం దక్కింది లేదాదక్కించుకున్నారు. ఆటంకాలు సమంజసం. దూరదర్శన్ కార్యక్రమ రూపకల్పనలో ప్రధానంగా ఉండేవి రెండువిభాగాలు. కార్యక్రమాలు రూపొందించే కార్యక్రమ విభాగం. ఇదే ప్రధాన విభాగం. రెండవది కార్యక్రమరూపకల్పనలో సాంకేతిక సహకారం అందించే ఇంజనీరింగ్ విభాగం.కాలక్రమంలో కార్యక్రమ విభాగం సిబ్బంది తగ్గిపోతుండటంతో కార్యక్రమ రూపకల్పనలో కనీస అవగాహనలేనిఇంజనీరింగ్ విభాగానికి అధికారం అప్పచెప్పటం మొదలైంది. అప్పటినుండు సప్తగిరి తిరోగమనం ప్రారంభమైందని చెప్పొచ్చు.వీరికి అనుభవరాహిత్యం వల్ల కార్యక్రమ రూపకల్పన, ప్రసారం ఆసాంతం కుంటుపడింది.కార్యక్రమరూపకల్పనలో ఎంతో అనుభవమున్న కార్యక్రమ రూపకల్పన విభాగంలో పనిచేసే వారికి పదోన్నతులుసరైన సమయంలో ఇవ్వక పోవడం, ఇంజనీరింగ్ విభాగానికి అధికారం అప్పగించడం ఆత్మహత్యాసదృశమైంది.ఇక్కడ జరిగిన మరో విచిత్రం ఏమిటంటే దూరదర్శన్ లో కార్యక్రమ విభాగంలో పై స్థాయి అధికారులు లేరనేకారణంతో ఆకాశవాణి అధికారులను దూరదర్శన్ లోకి బలవంతంగా పంపించడం ప్రారంభమైంది. ఆకాశవాణి ప్రధానంగా ధ్వని ఆధారిత కార్యక్రమ రూపకల్పనకు ఉద్దేశించింది.దూరదర్శన్ అనేది దృశ్య మాధ్యమంగా సాగుతుంది. రెండింటికీ ఆకాశానికి భూమికి ఉన్నంత వ్యత్యాసంఉంటుంది. ఆకాశవాణిలో పనిచేసే అధికాలకి దూరదర్శన్ గురించి ఆవగించంతైనా అవగాహన ఉండదు. కానిఇక్కడ ఉన్న సదుపాయాలకి, ప్రాముఖ్యతకు ఆకర్షితులై చాలామంది ఆకాశవాణి అధికారులు దూరదర్శన్ లోకిరావటం జరుగుతోంది. వీరి అనుభవ రాహిత్యం వల్ల కార్యక్రమ రూపకల్పన ఘోరంగా దెబ్బతింటోందనే విమర్శలు వచ్చిపడుతున్నాయి.దూరదర్శన్ సప్తగిరి విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా సాగిన ఈ విధ్వంసం వల్ల సప్తగిరి ఛానల్ ప్రతిష్ట చాలా దిగజారిందనేది బహిరంగంగా చర్చనీయాంశంగా మారింది. కొత్త కార్యక్రమాలు ముందుకు సాగలేదు. దూరదర్శన్ లో ఎంతో అనుభవం ఉన్న కార్యక్రమఅధికారులకు అధికారం ఇవ్వలేదు. ఎటువంటి అవగాహన లేని ఆకాశవాణి అధికారుల వల్ల కార్యక్రమాలరూపకల్పన ఘోరంగా విఫలమైంది.దీనికి తోడు సప్తగిరి ఛానల్ హెడ్ ఆఫ్ ఆఫీసర్లుగా ఇంజనీరింగ్ అధికారుల నియామం కూడా దీనికి తోడైంది.వీరిలో కొంతమంది, ఆకాశవాణి అధికారులు దూరదర్శన్ లో కి రావటానికి ఇతోధికంగా సాయం అందిస్తుంటారుఅనేకంటే ప్రధాన కారణం అంటే సబబు. దూరదర్శన్ పప్తగిరి ఇంజనీరింగ్ అధికారలకు ఆకాశవాణి ప్రోగ్రాంఅధికారులను దూరదర్శన్ సప్తగిరి లోకి తీసుకు రావలసిన అవసరం ఏమిటి. దీనికి ప్రధాన కారణం, దూరదర్శన్‌కార్యక్రమ అధికాలు, కార్యక్రమాల రూపకల్పనకై చాలా సాంకేతిక అంశాల సదుపాయాలకై ఇంజనీరింగ్ విభాగంమీద ఒత్తిడి తీసుకు వస్తారు. చాలా మంది ఇంజనీరింగ్ అధికారులకు అది రుచించదు. ఎటువంటికార్యక్రమాలు రూపొందించకపోతే వారు సుఖంగా ఎ.సి. రూముల్లో గడపొచ్చు. అందుకే ఆకాశవాణిఅధికారులైతే వారికి దూరదర్శన్ కార్యక్రమ రూపకల్పనలో అనుభవం, అవగాహన రెండూ ఉండవు కాబట్టికార్యక్రమలు చేయటంలో వెనుకంజ వేస్తారు. హెడ్ ఆఫ్ ఆఫీసర్లు గా ఉన్న ఇంజనీరింగ్ అధికారులు ఆనందంగాజీతాలు తీసుకుంటూ ఛానల్ తిరోగమనానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఛానల్ చూసే ప్రేక్షకులు ఛానల్ నుంచి ఏమి ఆశిస్తున్నారో దాని గురించి ఎవరికీ పట్టదు. పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టర్ గా దూరదర్శన్ మీద ఉన్న గురుతర భాధ్యతకు ఇటువంటి పోకడలు నిరాశ కలిగిస్తాయి. Inform,Educate & Entertain అనే మూడు ప్రధాన విషయాలమీద దూరదర్శన్ పనిచేస్తుంది. అలాగే కళాకారులకుఅవకాశాలు ఇవ్వటంలో ముందుండాలి. కళాకారులను గౌరవించాలి. చిన్నపిల్లల కార్యక్రమాలనుండి పెద్దలకార్యక్రమాల రూపకల్పనలో ఎంతో అనుభవం ఉండాలి.ఈ పోటీ ప్రపంచంలో ప్రేక్షకులను మెప్పించగలగాలి.ఇప్పటికైనా అన్ని విభాగాల్లో అధికారులు తమ తమ స్వార్ధం పక్కన పెట్టి స్వచ్ఛంద సేవా భావంతో పని చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆన్‌లైన్ మందుల మాఫియాపై సమరం.. కృష్ణా జిల్లాలో మెడికల్ బంద్ వంద శాతం సక్సెస్ - సీ సీ కేశవరావు

**కార్పొరేట్ దోపిడీ,నకిలీ మందుల దందా ఆపకపోతే 'మెడికల్ ఎమర్జెన్సీ' తప్పదు - కొండపల్లి బుజ్జి**

**రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ-ఫార్మసీలు.. తక్షణమే నిషేధించాల్సిందే - జి సురేష్**

**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కార్పొరేట్ శక్తుల దోపిడీ,ఆన్‌లైన్ మందుల అక్రమ దందా నుండి ప్రజారోగ్యాన్ని,లక్షలాది మంది సంప్రదాయ ఔషధ వ్యాపారుల జీవనోపాధిని కాపాడుకోవడానికే బుధవారం కృష్ణా జిల్లా వ్యాప్తంగా ల్యాకౌట్ నిరసన చేపట్టామని,ఈ బంద్ వంద శాతం విజయవంతమైందని ది కృష్ణా డిస్ట్రిక్ట్ హోల్‌సేల్ డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ అధ్యక్షులు సి.సి. కేశవరావు,కార్యదర్శి పి. మురళీకృష్ణ(కొండపల్లి బుజ్జి ), కోశాధికారి జి. సురేష్ స్పష్టం చేశారు. ఏ ఐ ఓ సీ డి పిలుపులో భాగంగా జరిగిన ఈ నిరసనను ఉద్దేశించి వారు మాట్లాడుతూ,ప్రాణాధారమైన ఔషధ రంగాన్ని ఆన్‌లైన్ వ్యాపార మాఫియాకు ధారాదత్తం చేస్తూ,చట్టవిరుద్ధంగా సాగుతున్న ఈ-ఫార్మసీల విక్రయాలను ( జి ఎస్ ఆర్ 817) ప్రభుత్వం తక్షణమే నిషేధించాలని డిమాండ్ చేశారు.నిబంధనలను తుంగలో తొక్కుతూ కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అడ్డగోలు డిస్కౌంట్లు,కేవలం చిన్న వ్యాపారులను మార్కెట్ నుండి తుడిచిపెట్టే కుట్రలో భాగమేనని వారు మండిపడ్డారు.నాణ్యతా ప్రమాణాలు లేని,నకిలీ మరియు నిషిద్ధ




మందులను ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శక్తులపై ప్రభుత్వం జి ఎస్ ఆర్ 220 నిబంధనల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేవలం లాభాపేక్షతో రోగుల జీవితాలను ఫణంగా పెడుతున్న ఆన్‌లైన్ విధానాన్ని అరికట్టకపోతే,రాబోయే రోజుల్లో ఔషధ సరఫరాలను పూర్తిగా నిలిపివేసి దేశవ్యాప్తంగా మెడికల్ ఎమర్జెన్సీ తరహాలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అసోసియేషన్ నాయకత్వం ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించింది.

## డా.శ్రీ కృష్ణ నేతృత్వంలో ప్రతిభావంతులకు సత్కారం

**శ్రీ సంపూర్ణ భగవద్గీత పారాయణంలో గోల్డ్ మెడల్ సాధించిన ఉల్లాస మహాలక్ష్మి .**







**గుడివాడ, మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంపూర్ణ భగవద్గీత కంఠస్థ పారాయణంలో ఉల్లాస మహాలక్ష్మి గోల్డ్ మెడల్ సాధించారు. నందివాడ మండలంలోని, తమిరిస గ్రామానికి చెందిన ఈమె ఇటీవల గచ్చిబౌలి మైసూర్ దత్త పీఠం వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఆమె ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడలను అందుకున్నారు.మైసూర్ దత్త పీఠం సచ్చిదానంద సద్గురు స్వామీజీ చేతుల మీదుగా ఆమె మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఈ ఘనతను సాధించి తమిరిస గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని గ్రామస్తులు మహాలక్ష్మి నీ కొనియాడారు. ఈ సందర్భంగా వారిని అఖిల భారత యాదవ మహా సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. కరేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలోని వేణుగోపాల స్వామి గుడి యందు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గోల్డ్ మెడల్ గ్రహీత మహాలక్ష్మి మాట్లాడుతూ అందరం కూడా భగవద్గీతను పాటించాలని, భగవద్గీత అనుసరించి తమ తమ జీవితాలను తేజవంతులుగా చేసుకోవాలని కోరారు. తమిరిస యాదవ సంఘం ప్రెసిడెంట్ నగుళ్ళ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్, సన్నాలా ఆంజనేయులు, సన్నాలా ఉమాశంకర్, జాజుల శివ ప్రసాద్, ఉల్లాస రామారావు, తోట నాగ ఆంజనేయులు, డాక్టర్ కరేటి శ్రీకృష్ణ యాదవ్, మరక నాగయ్య, మసి ముక్కు రాజు, జాజుల సాంబయ్య, నగుళ్ళ వీరయ్య, సన్నాల మంజుల దేవి, తోట విశ్వంశెట్టి శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ వేణుగోపాల స్వామి గుడి నూతన చైర్మన్ గా ఎన్నికైనందుకు తోట నాగార్జున ను మరియు తమిరిస ప్రాథమిక పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ మరియు ద్వితీయ స్థానాల్లో నిలిచినందుకు బత్రాజు పావని, సన్నాల గీతాంజలి లను గ్రామస్తులు సత్కరించారు.


## రోహిణి కార్తె లో ప్రజలు జాగ్రత్త వహించాలి..

**ఐదు రోజుల పాటు హీట్‌వేవ్ ముప్పు..**
**అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టర్ డీకే బాలాజీ.**



**మచిలీపట్నం మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లాపై రోహిణి కార్తె ఎండలు విరుచుకుపడనున్నాయి. మే 20 నుంచి 24వ తేదీ వరకు జిల్లాలో తీవ్ర ఉష్ణోగ్రతలు, వడగాల్పులు నమోదయ్యే అవకాశముందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. ఏపీఎస్డీఎంఏ, ఐఎండీ విడుదల చేసిన ప్రత్యేక బులెటిన్ ఆధారంగా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. వడగాల్పుల ప్రభావంతో చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్న వేళల్లో బయటకు రావద్దని, అత్యవసరం అయితేనే ప్రయాణాలు చేయాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండ తీవ్రత అత్యధికంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రజలు తగినంత నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం, గంజి వంటి ద్రవాలు తరచుగా తీసుకోవాలని సూచించారు. పలుచని, లేత రంగు పత్తి దుస్తులు ధరించడం, టోపీ లేదా గొడుగు వినియోగించడం ద్వారా ఎండ ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు, కూలీలు మధ్యాహ్న సమయంలో పొలాల్లో పనులు తగ్గించుకోవాలని, పశువులకు తగిన నీరు, నీడ కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు అప్రమత్తంగా ఉండి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలు పాటించాలని కలెక్టర్ కోరారు.

## పుప్పాల సూర్యనారాయణ మృతి



**పెదన మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కృత్తివెన్ను మండలం ఎండపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహారావు కు పితృ వియోగం అయింది. నరసింహ తండ్రి సూర్యనారాయణగారు బుధవారం అనారోగ్యం తో మృతి చెందారు.ఈయన వయస్సు 80 సంవత్సరాలు. ముగ్గురు కుమారులు.ఆయన మృతి పట్ల టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ గారు సంతాపం తెలిపారు.

## చెరువుల గుర్తింపు పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**పెదన మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెదన మండల పరిషత్ అభివృద్ధి అధికారి అరుణ మండల పరిధి లోని నందమూరు మడక గ్రామాలను బుధవారం సందర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టబడుతున్న చెరువుల గుర్తింపు పనులను పరిశీలించారు. గ్రామాల్లో చేపట్టవలసిన పనులపై స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధికి ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని సూచించారు.

## ఆన్ లైన్ వ్యాపారానికి నిరసనగా పెదనలో మూతబడిన మందుల దుకాణాలు




**పెదన మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆన్లైన్ మెడికల్ వ్యాపారం అరికట్టడంతో పాటు పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ దేశవ్యాప్త బందుకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం నాడు పెదనలో షాపులు మూతబడ్డాయి.మొత్తం 32 షాపులకు గాను 28 షాపులు మూసివేశారు.మానవతా దృక్పథంతో నాలుగు అటాచ్మెంట్ కౌంటర్లకు అనుమతి ఇచ్చారు.పలు రిటన్ మెడికల్ షాపులతో పాటు అపోలో ఫార్మసీ కూడా సమ్మెలో పాల్గొనడంతో ప్రజలకు కొంతమేర అసౌకర్యం కలిగింది.బంద్ విజయవంతకు సహకరించిన వారందరికీ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ సురేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ శిక్షణ తరగతులు



**పెనుగంచిప్రోలు,20( వార్త ప్రభ )**భారతీయజనతాపార్టీ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్య మహా ప్రశిక్షణ అభియాన్ రెండురోజులు పాటు ఎన్టీఆర్ జిల్లాలోని బిజెపి రాష్ట్ర జిల్లా మరియు మండల అధ్యక్షుల శిక్షణ తరగతులు బుధవారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ జిల్లా పెనగంచిప్రోలు లో నీ కంఠమనేని ఫంక్షన్ హాల్ నందు ప్రారంభమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాసం వెంకటేశ్వర్లు, దక్షణాది రాష్ట్రాల ప్రశిక్షణ కమిటి కన్వినర్ పీవీన్ పీవీన్ మాధవ్, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మొదటి కాలాంసం భారతీయ జనతా పార్టీ సిద్ధాంత భూమిక అనే అంశం పై భారతీయజనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ మాట్లాడుతూ దేశం ముందు, పార్టీ తరువాత,వ్యక్తిగతం చివరఅనే సిద్ధాంతంతో మనం పని చేస్తున్నామన్నారు,భారత్ మాతాకీ జై అనే నినాదాన్ని మన సిద్ధాంతంగా స్వీకరించి ముందుకు వెళుతున్నామని,హిందూ జీవన దృష్టి అంటే అందరిని సమానంగా చూసే దృష్టి అన్నారు. అటువంటి దృష్టిని ప్రపంచ మంతా ఆచరిస్తే ప్రపంచమంతా హిందూ ధర్మాన్ని ఆచరించాలని అనిబిసెంట్ వివరించారని,ప్రపంచ గందరగోళానికి సమాదానం మన ఆధ్యాత్మిక తత్వం సమాధానం దొరుకుతుందని, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ భారతీయజనతాపార్టీ గర్తు కమలాన్ని పెట్టారని,కమలం బుగదలోనించి వికశిస్తుందని కాని కమాలానికి బురద అంటదని,కమలం పువ్వులోని ప్రతిరేఖ ఒక అంశాన్ని గుర్తు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, కార్యదర్శి కల్లూరి శ్రీ వాణి తదితరులు పాల్గొన్నారు....

## స్వచ్ఛపథం గ్రామ పంచాయతీ అధికారులు.



**కోడూరు, మే 20 (వార్తా ప్రభ) :**స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధవారం నిరంతర పారిశుధ్య కార్యక్రమం చేపట్టినట్లు కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావు తెలిపారు. బుధవారం తమ సిబ్బందితో కలిపి కోడూరు నరసింహపురం రోడ్డు ప్రక్కన ఉన్న చెత్త పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రపరిచారు.గ్రామ ప్రజలు తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ వారి వాహనాలలో మాత్రమే వేయాలని సూచించారు.జూపూడి సుభా చంద్రబోస్ జూపూడి శ్రీనివాసు, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

# జింజేరు గ్రామంలో ఘర్షణ.. యువకుడిపై కర్రతో దాడి.

**మహిళపై కూడా దాడి కి పాల్పడిన వైనం.**

**బాధితుడు తలకు తీవ్ర గాయాలు.. ఆరు కుట్లు వేసిన వైద్యులు.**



**మచిలీపట్నం మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):**కృష్ణా జిల్లా పెడన మండలం జింజేరు గ్రామంలో కుటుంబ వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసి యువకుడిపై కర్రతో దాడి జరిగిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో ఓరుగంటి బాబు సురేష్ తీవ్రంగా గాయపడగా, కుటుంబ సభ్యులు వెంటనే అతడిని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి కు తరలించి చికిత్స అందించారు. సేకరించిన వివరాల ప్రకారం.. ఓరుగంటి నాగేశ్వరరావు భార్య సుజాతతో కొమరిపాలెం వెంకన్న, ఏసు, శీను అనే వ్యక్తులు ఘర్షణకు దిగి యాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో తల్లి సుజాత పై దాడి ని అడ్డుకోవడానికి కుమారుడు బాబు సురేష్ వెళ్లగా, అతడిపై కూడా దాడి చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ దాడి సమయంలో వెంకన్న చేతిలో ఉన్న కర్రతో సురేష్ తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. రక్తస్రావంతో కుప్పకూలిన సురేష్‌ను కుటుంబ సభ్యులు వెంటనే మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స చేసి గాయానికి ఆరు కుట్లు వేశారు. ఈ ఘర్షణలో మూడు కాసుల బంగారు గొలుసు కూడా పోయిందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఘటనపై వెంకన్న, ఏసు, శీను పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

# గ్రామాల్లో రహదారులు స్వచ్ఛంగా ఉండాలనే సంకల్పంతో స్వచ్ఛ పథం-

**-డిపివో లావణ్య కుమారి**

**చంద్రగూడెం లో స్వచ్ఛ పథం కార్యక్రమంలో పాల్గొన్న డిపివో లావణ్య కుమారి**




**జి.కొండూరు:మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామాల్లో రహదారులు స్వచ్ఛంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం స్వచ్ఛ పథం నకు శ్రీకారం చుట్టిందని జిల్లా పంచాయితీ అధికారి లావణ్య కుమారి పేర్కొన్నారు. మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామంలో ఎంపీడివో, ఆ గ్రామ ప్రత్యేక అధికారి పానెం అనురాధ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన స్వచ్ఛ పథం కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి లావణ్య కుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ పథం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాము లై విజయవంతం చేయాలని కోరారు.కొత్త చంద్రగూడెం, పాత చంద్రగూడెం గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమంతో పాటు నీటి కులాయిలు వీధిలైట్లు,సిమెంటు రోడ్డు రెండు పక్కల గ్రావెల్ మట్టి ఏర్పాటు,డ్రైనేజీ వ్యవస్థ, పంచాయతీ వాటర్ పైపు లైన్ లీకేజీ తదితర వాటిని పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆమె చంద్రగూడెం గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులతో పాటు మౌలిక వసతుల ఏర్పాటు వారం రోజుల్లో చేయాలని ఆదేశించారు.అవసరమైతే మండలం లోని కొంతమంది పారిశుధ్య కార్మికులను అదనంగా చంద్రగూడెంలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.జనగణన కార్యక్రమంలో భాగంగా జంగాలపల్లి గ్రామాన్ని డిపివో లావణ్య కుమారి సందరిసిం చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ దరియ, డిప్యుటీ ఎంపీడివో జయప్రకాష్,గ్రామ పంచాయితీ కార్యదర్శి దుర్గాప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు, జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,తెలుగుదేశం పార్టీల మైలవరం మండల అధ్యక్షు లు జోనబోయిన గోపాలస్వామి,తెలుగుదేశం గ్రామపార్టీ అధ్యక్షులు కోటగిరి పాపారావు, జనసేనపార్టీ గ్రామ అధ్యక్షులు ఆయంచ శివరాం ప్రసాద్,గ్రామ సచివాలయ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ కొవ్వొత్తుల నిరసన



**విస్సన్నపేట మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా అంబేద్కర్ సెంటర్ నందు కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ నల్లగట్ల సుధారాణి, వైసీపీ గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర నాయకులు నరేడ్ల వీరారెడ్డి,జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఎంపీపీ గద్దల మల్లయ్య, జిల్లా వైసీపీ లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ సిరసాని ప్రకాష్, జిల్లా నాయకులు చింతల ప్రసాద్ రెడ్డి, కొర్లమండ వైసిపి నాయకులు లక్ష్మణరావు,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తానంకి రాంబాబు, మాజీ ఎంపీపీ భూక్య రాణి జిల్లా నాయకులు ఎం జయరాజు, రామవరపు శ్రీను, తిరుపతిరావు కాలేషా కల్ నాయక్, షరీఫ్ నాని, వెంగళ బ్రదర్స్ దస్తగిరి, ఆలీ, భాష, శీలం శ్రీను, సాదుపాటి కోటేశ్వరరావు, జయకర్ విక్రం సతీష్, చికెన్ బి మహేశ్వరావు సాంబయ్య, పిల్లి రాజేష్, దస్తగిరి వల్లభ దాసు నరసింహారావు గొర్రె లాజర్, చశీద్రుపట్ల మాజీ సర్పంచ్ భూబత్తుల బాలకొండయ్య, మాజీ సర్పంచ్ పి లక్ష్మయ్య విస్సన్నపేట మాజీ వార్డ్ మెంబర్ సానం ధనలక్ష్మి, సుదర్శనం చిరంజీవి సూర్య నాయక్ కాంతయ్య ఏ ఆలయ రెడ్డి నటరాజ్ జి సీతారామయ్య బి మాధవరావు సునీల్ చెన్నారావు నరసాపురం వైసిపి నాయకులు చెన్నారావు, కలగర వైసిపి నాయకులు కే తిరుపతిరావు రామచంద్రపురం వైసీపీ యూత్ నాయకులు షణ్ముఖ రెడ్డి, కాపు నాయకులు హరి, గిరిజన నాయకుడు ధారావత్ శీను అడ్డగట్ల శ్రీను పుట్రాల వైసిపి నాయకులు గజ్జల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ మధ్యాహ్నం 12 నుంచి నాలుగు గంటల వరకు బయటకు రావద్దు

**పెరుగుతున్న ఎండ తీవ్రత కనుగుణంగా రక్షణ చర్యలు తీసుకుంటున్నాం**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెరుగుతున్న ఎండ తీవ్రత దృశ్య రానున్న వారం రోజుల్లో ప్రజలందరూ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు బయటకు రావద్దని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర విన్నవించారు. బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో నగరపాలక సంస్థ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెరుగుతున్న ఎండ తీవ్రతకు ప్రజలకు వడదెబ్బ తగలకుండా అధికారులు తీసుకోవాల్సిన చర్యలు ప్రజలకు కల్పించాల్సిన అవగాహన కార్యక్రమాలపై సమావేశం నిర్వహించి, ప్రజల ఆరోగ్య రక్షణకు అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రజలకు వడదెబ్బ తగలకుండా నగర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు "డూస్ అండ్ డోంట్స్" కరపత్రాలు, సోషల్ మీడియా, పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డులు, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా బస్ స్టాండ్లు, మార్కెట్లు, ట్రాఫిక్ జంక్షన్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, అన్నా క్యాంటీన్లు, అధిక రద్దీ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలు, చలివేంద్రాలు, తాత్కాలిక నీటి కియోస్కులు, షెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన 104 చలివేంద్రాలను సమీక్షించి అవసరమైతే మరిన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ప్రధాన రహదారులు, ట్రాఫిక్ కూడళ్లు, మార్కెట్లు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో మిస్ట్ వాహనాల ద్వారా నీటి తుంపర్లు జల్లడం, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేయడం, తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు కొనసాగించాలని తెలిపారు. ప్రతి అన్నా క్యాంటీన్ క్యూ లైన్ వద్ద కచ్చితంగా నీడను ఏర్పాటు చేయాలని, నగరంలోని ఉద్యానవనాలు, ఆట స్థలాలకు ఉదయం 9 గంటల తర్వాత మరియు సాయంత్రం 5 గంటల లోపు ప్రజలు, ముఖ్యంగా వాకర్లు రాకుండా అవగాహన కల్పించాలని సూచించారు. వృద్ధులు, నిరాశ్రయులు, వీధి వ్యాపారులు, పారిశుద్ధ్య కార్మికులు, నిర్మాణ కార్మికుల పై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. వార్డు స్థాయిలో అవసరమైన ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్, తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే పనులు, పారిశుద్ధ్య కార్యకలాపాలు, డీసిల్టింగ్, నిర్మాణ పనులు ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మాత్రమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, లీకేజీలను వెంటనే మరమ్మతు చేయాలని, క్లోరినేషన్, నీటి నాణ్యత పరీక్షలను నిరంతరం నిర్వహించాలని కమిషనర్ తెలిపారు. హీట్ వేవ్‌కు సంబంధించిన ఫిర్యాదులు, అత్యవసర పరిస్థితుల పరిష్కారానికి కంట్రోల్ రూములు నిరంతరం పనిచేయాలని ఆదేశించారు. జంతువులు, పక్షుల రక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. పార్కులు, మార్కెట్లు, ప్రధాన కూడళ్లలో పక్షులకు నీటి పాత్రలు, జంతువులకు తాగునీటి తొట్లు ఏర్పాటు చేసి వాటిని క్రమం తప్పకుండా నింపేలా చూడాలని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, జోనల్ కార్యాలయాలు, సచివాలయాల్లో కూడా పక్షులకు నీటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ పరిస్థితులను పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. హీట్ వేవ్‌కు సంబంధించిన ఏ అత్యవసర పరిస్థితి వచ్చినా వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి వెంకటేశ్వరరావు ఏ రవీంద్రరావు, జోనల్ కమిషనర్లు కే.షమ్మీ, కే ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె. శ్రీనివాస్, ఏ శ్రీనివాసరెడ్డి, జి సామ్రాజ్యం, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు అన్నపూర్ణ,గోపాల్ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి హరీష్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**విస్సన్నపేట మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్ టి ఈ పి, పి.బి ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో చెస్ట్ ఊపిరితిత్తులు సంబంధిత ఎక్సరే పరీక్షల కార్యక్రమంను ఎంపీపీ గద్దల మల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్యశాఖ అధికారి కే శ్రీనివాసరావు,ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయ సహకారాలతో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దలమలే మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ అనేది దేశవ్యాప్తంగా క్షయ వ్యాధిని నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ఒక జాతీయ కార్యక్రమం అని ఇది క్రియాశీల బలహీనత మ్యాపింగ్ ను విస్తృతం చేస్తుందని ఉచిత అధునాతన స్క్రీనింగ్ ను (ఏఐ ఆధారిత ఎక్సరేలు మరియు మాలిక్యులర్ టెస్టింగ్ తో సహా ) అందిస్తుందని చెప్పారు. తక్కువ ఎవరిది కల ఔషధ నిరోధక చికిత్స విధానాలను అందిస్తుందని క్షయమిత్ర కార్యక్రమం ద్వారా ఎన్నికైన వ్యక్తులను ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు క్షయ రోగులను దత్తత తీసుకొని వారికి కీలకమైన పోషకాహార మరియు వృత్తిపరమైన సహాయాన్ని అందించడానికి వీలు కల్పించే ఒక సామాజిక సహాయ పోర్టల్ క్షయమిత్ర అన్నారు. క్షయ పోషణ యోజన కార్యక్రమం ద్వారా చికిత్స సమయంలో వారికి పోషకాహారం మద్దతు కోసం వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా ఐఎన్ఆర్ 3000 రూపాయలు నగదు బదిలీ అందిస్తుందని ఉచిత రోగ నిర్ధారణ మరియు చికిత్స కొరకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో సార్వత్రిక పరీక్షలో మరియు ఉచిత అత్యాధునిక మందులు పంపిణీ అందిస్తున్నారని తెలియజేశారు. అధికారిక ని క్షయమిత్ర పోర్టల్ లో దాతగా నమోదు చేసుకోవచ్చు లేదా సహాయం కోరవచ్చని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ మార్గదర్శకాలు మరియు జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం గురించి అందరూ విధిగా తెలుసుకొని పదిమందికి అవగాహన కల్పించాలన్నారు. ఎన్ టి ఈ పి జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై రాష్ట్రస్థాయి మార్గదర్శకాలు మరియు వనరులను పొందవచ్చు అని సులుకైన స్క్రీనింగ్ లను ఉపయోగించుకోవడం ద్వారా ఈ డ్రైవ్ 20 కోట్లకు పైగా బలహీన పౌరులకు పరీక్షలు నిర్వహించి లక్షలాది కేసులో నిర్ధారించి ప్రపంచ సగటును అధిగమించి 90 శాతం చికిత్స విజయవంతం అయ్యే రేటును సాధించిందని 46 వేలకు పైగా గ్రామపంచాయతీ ఇప్పటికే అధికారికంగా తీపి రహితంగా ధ్రువీకరించబడ్డాయని ఇది ఆనందదాయకశీ అని ఎంపీపీ చెప్పారు.



# క్రైస్తవ్యానికే మచ్చ నకిలీ పాస్టర్ అభినయ్ దర్శన్.

**క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్**

**నిజాన్ని 24 గంటల్లోనే నిగ్గుతేల్చిన ప్రభుత్వం**



**కాకినాడ, మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాస్టర్ ముసుగులో అమాయక ప్రజలను, క్రైస్తవ సమాజాన్ని నమ్మించి వంచిస్తున్న అభినయ్ దర్శన్ అనే నకిలీ పాస్టర్ నిజస్వరూపాన్ని కేవలం 24 గంటల వ్యవధిలోనే బయటపెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు 'క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ' హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు మోసా అబ్రహం మాట్లాడుతూ నకిలీ పాస్టర్ అభినయ దర్శన్ పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో దైవ సేవకులమనే ముసుగు వేసుకుని, నీచమైన ఆలోచనలతో క్రైస్తవ సమాజానికి మచ్చ తెచ్చే ఇలాంటి నకిలీ వ్యక్తుల సంఖ్య ఈ మధ్యకాలంలో పెరిగిపోవడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన సేవకులను గుర్తించాల్సిన సమయం వచ్చిందన్నారు.సమాజంలో నిజాయితీగా, నిబద్ధతతో సేవ చేస్తున్న ఎందరో క్రైస్తవ నాయకులకు, నిజమైన దైవ సేవకులకు మద్దతు ఇచ్చేవారు కరువవుతున్నారని. కానీ, అభినయ్ లాంటి మోసగాళ్లను నమ్మి, వారికి సహకరించే శక్తులు ఎందరో ఉన్నారన్నారు. ఇప్పటికైనా క్రైస్తవ సమాజం మేల్కోని. ఇలాంటి మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉంటూ, నిజమైన నాయకత్వాన్ని గుర్తించాలన్నారు. ఆ దుష్టశక్తుల వెనుక ఉన్నది ఎవరనే నిజం ప్రభుత్వం తేల్చాలని , క్రైస్తవ్యంలో ఇంకా పాస్టర్ల ముసుగులో నటన చేస్తున్న వారు చాలా మంది ఉన్నారని, వారిని వెనుక ఉండి ప్రోత్సహిస్తున్న కొన్ని అదృశ్య శక్తులను కూడా బట్టబయలు చేయాల్సిన అవసరం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాన్ని 24 గంటల్లోనే నిగ్గు తేల్చిన ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాజ్యసభ సభ్యులు సానా సతీష్, హోం మంత్రి వంగలపూడి అనిత,డిజిపి,ఎస్పీ, పోలీసు సిబ్బందికీ క్రిస్టియన్ కౌన్సిల్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. మోజెస్ కుమార్, సెక్రటరీ ఎస్.ప్రభాకర్, పి.సాల్మన్ రాజు , సుభాష్ అధిక సంఖ్యలో క్రైస్తవ నాయకులు క్రైస్తవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు మార్గదర్శి ప్రకాశం పంతులు.

**-బి.బి.ఏ.అధ్యక్షులు విష్ణుభట్ల లక్ష్మీనారాయణ**



**విజయవాడ, మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిరు పేద కుటుంబంలో పుట్టి ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అయినటువంటి టంగుటూరి ప్రకాశం పంతులు న్యాయవాదులకు ఆదర్శప్రాయుడిని బి బి ఏ అధ్యక్షులు విష్ణుభట్ల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఆ రోజుల్లోనే లక్షల్లో సంపాదించినటువంటి ప్రకాశం పంతులు ఆ ధనం ప్రజాసేవకే ఖర్చు పెట్టారని గుర్తు చేశారు. రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా ప్రకాశం బ్యారేజీ నిర్మాణంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని ప్రకాశం పంతులు సేవలను కొనియాడారు . బి బి ఏ ప్రధాన కార్యదర్శి వలిబోయిన కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఇస్తంశెట్టి ఉషా జ్యోతి, కె ఇందిరా, జెట్టి రవి న్యాయవాదులు కంచర్ల రవికుమార్ వి జయ్ ప్రకాష్ నిర్మల్ రాజేష్, సత్యనారాయణ రెడ్డి తదితరులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# జిల్లా పరిషత్ నిధులు 27 లక్షలతో అభివృద్ధి పనులు...



**కృత్తివెన్ను మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృత్తివెన్ను మండలం చిన గొల్లపాలెం ఎటి పవర్ గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ నిధులతో సిమెంట్ డ్రైయిన్ పనులను జడ్పీటీసీ మైలా రత్నకుమారి గ్రామస్తులతో కలిసి ప్రారంభించడం జరిగింది. సుమారు 27 లక్షల రూపాయలతో 650 మీటర్లు పొడవున ఈ సిమెంట్ డ్రైనేజీ నిర్మించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మైలా వీర్రాజు మాజీ సర్పంచ్ కే బాబ్జి గోవింద్ స్వామి భాస్కర్ రావు నాగరాజు యోహాను యాకోబు శ్రీరాములు రామకృష్ణ గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా.. !



**గుడివాడ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):** బుధవారం ఉదయం టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదురుగా పెన్షన్ల సంఘం పిలుపుమేరకు బిఎస్ఎన్ఎల్ వారికి రావలసిన మరియు ఐడిఏ జనవరి నుంచి రావాల్సిన బకాయిలను ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ధర్నా చేయడమైనది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏజీఎం రవికుమార్, రమేష్, ఎస్ ఎం అలీ ఎటిఎం తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కృష్ణాజిల్లా స్థాయి ఎస్ఏఏపి లీగ్ 2026 వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు



**గుడివాడ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కృష్ణాజిల్లా లోని ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులను తయారు చేసే కర్మగారంగా పనిచేస్తుందని ఎన్‌టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా స్థాయి ఎస్ఏఏపి లీగ్ 2026 వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు ఎన్‌టీఆర్ స్టేడియం ఇండోర్ హాల్‌లో జయప్రదంగా ముగిశాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంలో ఎంతో మంది వెయిట్ లిఫ్టర్స్ జిల్లా, జాతీయ, అంతర్జాతీయ స్థాయి లలో గెలుపొంది పథకాలు సాధించిన ఘనత ఉందన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ నిరంతరం క్రీడాకారుల పట్ల అంకితభావంతో కృషి చేస్తుందన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సలహాలు సూచనలతో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఏ విధమైన క్రీడలనైనా నిర్వహించటానికి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ముందు ఉంటుందన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో జిల్లా ప్రతిష్టను పెంచుతాయని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మీ తెలియజేశారు. క్రీడాకారులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం వారీ చేతుల మీదగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. వెయిట్ లిఫ్టింగ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వర్ రావు, జే ఉష కుమారి ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టర్ కే శిరోమణి, మజ్జి త్రినాథ్, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు టెక్నికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ అభినందనీయం..



**గుడివాడ మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):** బుధవారం ఉదయం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఏజీఎం రవికుమార్ హాజరయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తారకరామా వాకర్స్ క్లబ్ ఫౌండర్ ఎస్ ఎం అలీ, అధ్యక్షులు రాధాకృష్ణ, సాంబశివరావు, మెరుగుమాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ పునరుద్ధరించాలి



**కృత్తివెన్ను మే 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎలాంటి అనుమతులు లేకుండా... కృత్తివెన్ను గ్రామం నుండి.. ఎంతోకాలంగా సరఫరా అవుతున్న విద్యుత్ లైనును.. కట్ చేసి... ఉప్పులూరుకు కలిపినందున... లో వోల్టేజ్ సమస్యతో... ఆ లక్షలాది రూపాయలతో... కొనుగోలు చేసిన టీవీలు ఫ్రిజ్లు.. కాలిపోతున్నాయని... గత పది రోజులుగా... విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని.. గ్రామానికి చెందిన... గ్రామం తరపున.. విద్యుత్ శాఖ అధికారులకు బుధవారం ఫిర్యాదు చేయడం జరిగింది... వెంటనే విద్యుత్ లైన్ పునరుద్ధరించాలని... గ్రామస్తులు కోరుతున్నారు

**రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు 69వ వర్ధంతి**



**హనుమాన్ జంక్షన్, మే20(వార్తాప్రభ)** రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 69వ వర్ధంతి నీ కానుమోలుశాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు బారిష్టర్గా పనిచేశారు, తను సంపాదించిన కోట్ల ఆస్తిని ప్రజలకు మహాత్మా గాంధీ స్ఫూర్తితో దానంచేసిన మహానుభావుడని, మద్రాస్ లో సైమన్ ఉద్యమ కాలంలో బ్రిటిష్ వారి తుపాకీ గుళ్ళకు ఎదురెళ్లి కాల్చండి రా అని ఎదురతడ్డిన ధైర్యశాలి అని, ఆ తదుపరి ఆంధ్ర కేసరిగా బిరుదు పొందిన వ్యక్తిఅని, ప్రత్యేక ఆంధ్రకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని, విద్యార్థిని విద్యార్థులు ఆయన చరితను తెలుసుకోవాలని ఆదర్శవంతులు కావాలని సుంకర సాంబశివ రాయల్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, మరియు రెడ్డి శ్రీనివాసరావు. గ్రంధాలయా అధికారి రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

PrinterPublisherand owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. EditorV. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188